జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 22 అక్టోబర్ 2025 పేజీలు : 14



2 లో..



లోడి బాలమ్మ కుటుంబానికి గ్రామ యువకుల సాయం

# ధాన్యం కొనుగోళ్లు తొందరగా ప్రారంభిస్తాం

## జిల్లా కలెక్టర్ హనుమంత రావు



**వలిగొండ అక్టోబర్ 21(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించి ఒకటి రెండు రోజులలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తామని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు .మంగళవారం ఆయన మండలంలోని ఎదుల్లగూడెం, మందాపురం, నాతాళ్ళగూడెం, రెడ్లరేపాక గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుకోలు కేంద్రాలలో నిల్వ చేసిన ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భముగా రైతులతో అధికారులతో మాట్లాడుతూ మండలంలో పూర్తి స్థాయిలో ఒకటి రెండు రోజులలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తామని, ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలు మ్యాచర్ 17% వచ్చేటట్లు రైతులు ధాన్యాన్ని ఆరబెట్టాలని సూచించారు.కొనుగోళ్ల కేంద్రాలలో రైతులకు నిల్వ నీడ లేకుండా ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, వారికి కనీసం టెంట్, మంచినీటి వసతి కల్పించాలని, ధాన్యం నాణ్యతగా ఆరబెట్టి ప్రభుత్వ మద్దతు ధరపొందాలని రైతులకు సూచించారు.రైతులు ఎవ్వరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తొందరగా కొనుగోళ్ల ప్రారంభిస్తామని అన్నారు, నాణ్యతగా ఆరపెట్టిన ధాన్యాన్ని మ్యాచర్ 17% వస్తె వెంటనే తుకాలు వేసి లారీలు సమకూర్చి మిల్లులకు రవాణా చేయాలని, లారీలలో ఎగుమతి చేసిన ధాన్యాన్ని ట్యాబ్లో నమోదు చేది రైతుకు తక్ చిట్టీల అందజేయాలని అన్నారు. గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వ భూమి ఉన్న చోట కొనుగోలు కేంద్రాలకు కేటాయిస్తామని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ...మిగతా 2లో

# అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- పోలీస్ అమరవీరుల త్యాగాన్ని స్మరిస్తూ అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి అధికారులు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘన నివాళులు
- శాంతి భద్రత పరిరక్షణ, ప్రజారక్షణే ధ్యేయంగా పోలీసుల నిత్య పోరాటం

2 లో..



# దేశంలో ఎక్కడ లేని విధంగా జాబ్ మేళా

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కొరకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది
-యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి
-రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



6 లో..

# చెన్న కృష్ణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**వలిగొండ అక్టోబర్ 21(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండలంలోని మందాపురంకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ స్వర్గీయ సోలిపురం చెన్న కృష్ణారెడ్డి సతీమణి కౌసల్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని కౌసల్యమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సోలిపుర ఉపేందర్ రెడ్డి, చెన్నారెడ్డి, సోలిపురం సాగర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బోయపల్లి యాదిరెడ్డి పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లు తొందరగా ప్రారంభిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

విశ్రాంత కేంద్రాల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి అనుమతులు రాగానే నిర్మాణాలు చేపడతామని



అన్నారు. మండాపురంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి త్వరితగతిన నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు



సూచించారు. అనంతరం రెడ్లరేపాకలోని ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రాన్ని పరిశీలించి రోగులకు సరిపడ మందులు నిల్వ ఉంచుకోవాలని, కాలం చెల్లిన మందులను ఇవ్వకూడదని వైద్య సిబ్బందికి సూచించారు. మండలకేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనీ మధ్యాహ్న భోజనాలను పరిశీలించి విద్యార్థులకు ప్రకారం నాణ్యమైన భోజనం పంపిణీ చేయాలని సూచించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గ్రామ పరిపాలన అధికారులకు భూభారతిలో నూతనంగా ప్రవేశ పెట్టిన సాదాబైనామల పై, రైతులకు భూసమస్యలపై, బర్త్ సర్ఫికెట్లపై, మరణ ధృవీకరణ సర్టిఫికెట్ల పంపిణీ పై క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి పకడ్బందీగా పంపిణీ చేయాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, తహశీల్దార్ దశరథ, డిప్యూటీ తహశీల్దార్ పల్లవి, మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి, హౌసింగ ఏ ఈ కిరణ్ , ఏ పి ఎం అంజయ్య,ఆ యా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లోడి బాలమ్మ కుటుంబానికి గ్రామ యువకుల సాయం

**ఆత్మకూరు, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి)**

కాముని గూడెంలో ఇటీవల మృతిచెందిన లోడి బాలమ్మ కుటుంబానికి గ్రామ యువకులు ఆదర్శంగా నిలిచారు. మానవతా దృక్పథంతో ముందుకొచ్చిన యువకులు, ఆ కుటుంబానికి రూ.25,000 ఆర్థిక సాయం అందజేశారు. బాలమ్మ మృతితో బాధలో ఉన్న కుటుంబ సభ్యులకు ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సాయాన్ని గ్రామ యువత తరపున అందజేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ,ఇది మా మానవతా బాధ్యత. ఇలాంటి సమయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు.గ్రామ పెద్దలు, ప్రజలు యువకుల సేవా మనోభావాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రాగటి ఆనంద్, బిసు శ్రీను ,నవీన్, నరేష్, సాయి కుమార్, చందర్, సందీప్, మహేష్, సునీల్,మల్లేష్, పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు మరువలేనివి





## పోలీస్ అమరవీరుల త్యాగాన్ని స్మరిస్తూ అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి అధికారులు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘన నివాళులు

## శాంతి భద్రత పరిరక్షణ, ప్రజారక్షణే ధ్యేయంగా పోలీసుల నిత్య పోరాటం

**నల్గొండ అక్టోబర్ 21(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

అక్టోబర్ 21 అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అమరవీరుల కుటుంబ సభ్యులతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హాజరై అమర వీరుల స్తూపం వద్ద అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులతో పుష్పగుచ్చాలతో నివాళలర్పించిన అనంతరం అమరవీరుల కుటుంబాలకు పరామర్శించి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ పోలీస్ శాఖ దేశంలోనే శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజా రక్షణకు విది నిర్వహణలో తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమర్ధవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని అన్నారు.ప్రాణ త్యాగాలతో పాటు ఎటువంటి సెలవలు లేకుండా ప్రజల రక్షణే ధ్యేయంగా పని చేయడం చాలా గొప్ప విషయం అని అన్నారు. ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా ఎందరో అమరులయ్యారని వారి త్యాగాలు మరవలేనివి అన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన అనుమతులు ఇవ్వడం జరిగిందనీ,ఇప్పటి వరకు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ నాలుగు ఖాళీలను గుర్తించడం జరిగిందని తెలిపారు. పోలీస్ అమరవీరుల స్మృతి ఎల్లప్పుడు గుర్తు చేసుకుంటూ వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ జిల్లా ప్రభుత్వ యంత్రాంగం అండగా ఉంటామని తెలిపారు. జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శాంతి భద్రతల పరిరక్షణకు విది నిర్వహణలో ఎంతో మంది అమారులవుతున్నారనీ, వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 అమరవీరుల స్మారక దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా విది నిర్వహణలో సంఘ విద్రోహ శక్తులతో పోరాడి 191 మంది పోలీసులు అమరులైనారనీ, వారిలో మన తెలంగాణ రాష్ట్రంలో ఐదుగురు ఉన్నారని తెలిపారు. ఎందరో పోలీస్ సిబ్బంది తమ అమూల్యమైన ప్రాణాలను లెక్కచేయకుండా విధి నిర్వాహణలో వారి ప్రాణాలను త్యాగం చేయడం జరిగిందని అన్నారు. వారి త్యాగం వలనే నేడు శాంతియుత వాతవరణం నెలకొన్నదని, ప్రజలు కూడా శాంతి యుతంగా ఉంటున్నారని, వారి త్యాగాలు మరవలేనివి అన్నారు. పోలీసులు శాంతి భద్రత పరిరక్షణ లో నిత్యం పోరాటం చేస్తున్నారని, మన జిల్లా లో ఇప్పటి వరకు 15 మంది విది నిర్వహణ అమరులైనారని అమరవీరులైన కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని అన్నారు. ఈ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం అక్టోబర్ 21%ర్% (పోలీస్ ఫ్లాగ్ డే) ను పురస్కరించుకొని జిల్లా లో అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో నేటి నుండి ఈ నెల 31వ తేది వరకు వివిధ కార్యక్రమాలు పోలీస్ ఓపెన్ హౌస్, మెగా రక్తదాన శిబిరాలు,షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ పోటీలు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు,సైకిల్ ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అమిత్ నారాయణ, అడిషనల్ ఎస్పి రమేష్, యస్.బి డీఎస్పీ మల్లారెడ్డి నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, ఏ. ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, సిఐలు రాఘవ రావు, రాము,మహా లక్ష్మయ్య, రాజశేఖర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, శ్రీను నాయక్,సురేష్,చంద్ర శేఖర్ రెడ్డి, ఆర్. ఐ లు సంతోష్, శ్రీను, హరిబాబు, సూరప్ప నాయుడు, నరసింహ ఎస్.ఐలు, ఆర్. ఎస్. ఐలు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, మరియు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# చదువుల తల్లికి దిక్కెవరు

### తన చదువు కోసం ఎవరైనా దాతలు స్పందించలని వేడుకుంటున్న తేజ శ్రీ



**కొండమల్లేపల్లి అక్టోబర్ 21, (ప్రజాజ్యోతి):**

నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలం కొండమల్లెపల్లి ఎస్సీ కాలనీకి చెందిన అందుగుల తేజశ్రీ పదో తరగతి ,ఇంటర్, నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ వరకు ప్రభుత్వ గురుకుల కళాశాలలో చదువుకుంది. తేజశ్రీ తల్లి సైదమ్మ,తండ్రి వెంకటయ్య రోజువారి కూలీలు. వీరికి ముగ్గురు అమ్మాయిలు. ఈ కుటుంబానికి ఎటువంటి వ్యవసాయ భూములు,సొంత ఇల్లు లేదు, కొండమల్లెపల్లి ఎస్సీ కాలనీలో అద్దె ఇంట్లో ఉంటున్నారు. తేజశ్రీకి ప్రభుత్వ మెడికల్ కళాశాల సింగరేణి,రామగుండం లో ఎంబిబిఎస్ ప్రథమ సంవత్సరం సీటు వచ్చింది ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం ఫీజు 1,22,000/- చెల్లించాల్సిన అవసరం ఉన్నది. ఫీజు చెల్లించే ఆర్థిక స్థోమత లేక ప్రస్తుతము ఇంటి వద్ద కూలి పనులకు వెళ్తుంది. తేజశ్రీ అక్క ప్రవళిక మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ నాలుగవ సంవత్సరం చదువుతున్నది, ప్రవళికకు ఒక సంవత్సరానికి ఫీజు 1,80,000 %=o%.వీరి తల్లిదండ్రులు ప్రవళిక మరియు తేజశ్రీ ఎంబిబిఎస్ ఫీజులు చెల్లించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం వీరి ఫీజులు చెల్లించే ఆర్థిక స్తోమత లేక వీరి చదువులు ఆగిపోయే పరిస్థితి ఉన్నది. వీలైన దాతలు తేజశ్రీ, ప్రవళిక ఎంబిబిఎస్ చదువుకు సహాయం చేయగలరు. తేజశ్రీ, ప్రవళిక తల్లి అందుగుల సైదమ్మ ఫోన్ పే/ గూగుల్ పే నెంబర్ 9182576945

# సమాజ సేవలో పోలీసు త్యాగం మరువలేనిది... ఎస్సై సతీష్


**ఆత్మకూర్ ఎం అక్టోబర్ 21(ప్రజా జ్యోతి)**

పోలీసుల నక్సలైట్ల సిమి ఉగ్రవాదులకు మధ్య జరిగిన పోరులో పలువురు పోలీసులు ప్రాణ త్యాగం చేశారు వారిలో ఎస్సై స్థాయి నుంచి కానిస్టేబుల్ హెూంగార్డు వరకు అమరులయ్యారు వారిలో భాగంగా 2006 ఆగస్టు 18న ఆత్మకూరు ఎం పోలీస్ స్టేషన్ పై నక్సలైట్లు దాడి చేశారు. ఈ సంఘటనలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ చాంద్ పాషా ఏఎస్ఐ సుల్తానుమ్మద్దీన్ కానిస్టేబుల్ కరీం హెూమ్ గార్డ్ లింగయ్య మృతి చెందారు. అనంతరం 2015 ఏప్రిల్ 4న మోత్కూరు మండలం జానకిపురంలో సిమీ ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో భాగంగా ఆత్మకూర్ ఎం ఎస్సై సిద్దయ్య కానిస్టేబుల్ చౌగోని నాగరాజు వీరమరణం పొందారు వాళ్ళ త్యాగాలను స్మరించుకుంటూ ఆత్మకూర్ మండల పోలీస్ స్టేషన్ లో ఇంచార్జ్ ఎస్సై సతీష్ వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సైదులు ,మల్లేష్, సైదా, హుస్సేన్, సుధాకర్ ప్రియాంక ,విజయ్ తదితరులు పాల్గొన్నారు..



# రోడ్డు ఎక్కిన మురుగు.... అవస్థల్లో వాహనదారులు





**మిర్యాలగూడ, అక్టోబర్ 21,( ప్రజాజ్యోతి):**

అస్తవ్యస్తంగా వున్న డ్రైనేజి వ్యవస్థ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వెరసి కాస్త వర్షానికే మురుగునీరు రోడ్లపై చేరి పట్టణవాసులను ఇబ్బందులకు గురి చేస్తున్న పరిస్థితి మిర్యాలగూడ పట్టణంలో నెలకొంది. బంగారుగడ్డ కబరస్థాన్ ప్రధాన రోడ్డుపై మంగళవారం కురిసిన చిన్నపాటి వర్షానికే కబరస్థాన్ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై సరైన డ్రైనేజీ లేక చిన్నపాటి వర్షానికే నీరు రోడ్లపై నిలచి,వాహనాలు మురుగునీటిలో కిందపడి ప్రమాదాలు జరగడమే కాకుండా, ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. సీజన్ వ్యాధులపై ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్న మురుగు నీరు నిలిచి దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. డ్రైనేజీలు లేక రోడ్డుపైనే మురుగునీరు ప్రవహించడంతో, ఆ మురుగునీరు ఎటు పోలేని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలు నిత్యం ఈ సమస్యనుఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి, డ్రైనేజీ ని ఏర్పాటు చేసి, ప్రజల ఆరోగ్యం కాపాడాలని ప్రజాసంఘాల నేతలు, వాహదారులు కోరుతున్నారు.

# దేశంలోని బహుజనులు ఏకం కావాలి

## బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



**పెన్ పహాడ్ మండలం అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి):**

దేశంలోని బహుజనులు ఏకం అయిననాడే మన హక్కులు సాధించుకోగలుగుతామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అభిప్రాయపడ్డారు. మంగళవారం ఆయన పెన్ పహాడ్ మండల కేంద్రంలో బీసీ ముఖ్యులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల18వ తేదీన జరిగిన తెలంగాణ రాష్ట్ర బంద్ ను ఒకసారి పరిశీలిస్తే అవకాశవాదులు చరిత్రహీనులు కూడా బందులో పాల్గొన్నారని ఎవరైతే బీసీలకు ద్రోహం చేశారో వారే బంద్ కు మద్దతు ఇచ్చి ముందు వరుసలో నిలబడ్డారని, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చకుండా అడ్డుకుని బీసీలకు ద్రోహం చేసింది ఎవరు మోసం చేసింది చేశారు అనేది చిన్న పిల్లవాడి ని అడిగినా చెబుతారని బీసీలు మరింత ఐక్యత సాధించి ఉద్యమాన్ని ముందుకు నడిపితేనే విజయం సాధిస్తామని దేశంలో మెజారిటీ కులస్తులమైన, మెజారిటీ ప్రజలమైన మనం ఉత్పత్తి కులాల శ్రవజీవులమని బీసీలు లేనిదే దేశం లేదని, ఓసీ లు మనువాదులు అని మతోన్మాదులని వారంతా ఏకమై మనలను మోసం చేస్తున్నారని మన శ్రమ ను దోచుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు హిందూ హిందూ అంటూ మన మెజారిటీ బీసీలను మోసం చేస్తున్నారని ఈ కుట్రలను బీసీలు తెలుసుకోవాలని బీసీలను మోసం చేయడానికి బీసీలను దోచుకోవడానికి బీసీలను అన్ని రకాలుగా బానిసలుగా చేసుకోవడానికి దోపిడీ మతోన్మాదులు హిందూ అనే పదాన్ని సృష్టించారని హిందూ హిందూ అంటూ వాడు చక్రం తిప్పుతూ మన మీద పెత్తనం చేస్తున్న విషయాన్ని బీసీలు గ్రహించి... మతోన్మాదుల చెర నుంచి బీసీలు బయటకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, ఏఐవైఎఫ్ నాయకులు పరికె భరత్ ఉన్నారు

# "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో పాల్గొన్న 3 లక్షల మంది

## ఈనెల 25 తో ముగియనున్న సర్వే

**నల్గొండ అక్టోబర్ 21(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల నుండి దాదాపు మూడు లక్షలకు పైగా పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున అనే వెబ్సైట్ లో సందర్శించి ప్రతీ ఒక్కరు తమ సలహాలు సూచనలను అందించాల్సింగా ఒక అధికార ప్రకటనలో తెలియ చేశారు.

# ఘనంగా నాంపల్లి లో పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం

**నాంపల్లి, అక్టోబర్ ,21(,ప్రజా జ్యోతి)**



:మండల కేంద్రంలోని స్థానిక పోలీసు స్టేషన్లో మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. అక్టోబర్ 21,1959 న భారత్- చైనా సరిహద్దు వద్ద దేశ భద్రత కోసం ప్రాణ త్యాగం చేసిన పదిమంది సిఆర్పిఎఫ్ జవాన్ల స్ఫూర్తితో,సరిహద్దు ప్రాంతంలో 16 వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టి మంచు పర్వతాల మధ్యన ఉన్న వేడి నీటి బుగ్గ (హాట్ స్ప్రింగ్) అమర జవానుల త్యాగాలకు ప్రతీకగా మన మధ్య నిలిచి ఉంది. శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి. సమాజం సురక్షితంగా ఉందంటే పోలీసుల కృషి, సేవలు కారణమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే లింగారెడ్డి, ఏ ఎస్సై చంద్రారెడ్డి, జందార్ నరసింహ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాలలో ఉచిత గాలికుంటు నివారణ టీకాలు

**రాజాపేట, అక్టోబర్ 21, (ప్రజా జ్యోతి)**



రాజపేట మండలం జాల గ్రామంలో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మంగళవారం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ యం. చంద్రారెడ్డి మాట్లాడుతూ పాడి రైతు సోదరులందరూ పాడిపశువులకు, దూడలకు గాలికుంటు టీకాలు తప్పకుండా ఇప్పించుకోవాలన్నారు. గాలికుంటు వ్యాధి వలన ఆర్థికంగా నష్టపోతున్నారని, ఆవుల్లో, గేదెల్లో ఈ వ్యాధి వలన పాల ఉత్పత్తి తగ్గి, మేత తినకపోవడం, జ్వరంతో బాధపడడం, చూడు గేదెలు,ఆవులు ఈడ్చుకు పోవడం,పనిచేసే ఎద్దులు, కోడెదూడలు పని చేసే సామర్థ్యం తగ్గిపోవడం జరుగుతుందన్నారు. రైతు లందరూ పప్పు జాతి పశుగ్రాసాలు సాగు చేసుకుంటే దాణ ఖర్చు తగ్గి,పాల ఉత్పత్తి పెరిగి రైతుకు ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది తిప్పర్తి, శ్రీకాంత్, అజయ్ కుమార్ బర్మా వరుణ్, మాజీ సర్పంచ్ గుంటి మధుసూదనరెడ్డి, పాడిరైతులు పాల్గొన్నారు.

# అన్ని దానాలలో అన్నదానం మహాదానం

## వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21(ప్రజాజ్యోతి):**

అమావాస్య తిథి సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కొత్త బస్టాండ్ లో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి104ఏ రీజియన్ 5 వాసవి యూత్ క్లబ్ ప్రెసిడెంట్ వెంపటి రవితేజ, యామా సంతోష్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని,అన్ని దానాలకన్నా అన్నదానమెంతో గొప్పదని అన్నారు. అన్నదానంతో ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని అన్నారు. ఎన్నో వేల జన్మలకు గానీ మానవజన్మ ప్రాప్తించదని,అటువంటి జన్మనిచ్చిన మన పూర్వీకులను గుర్తుంచుకుని ప్రార్థించాలని పేర్కొన్నారు. కనీసం ఒక్కరోజైనా వారికి తర్పణం వదలాలని,సాధ్యం కాని వారు అమావాస్య తిథి రోజున పితృదేవతలకు పూజలు చేసి వారిని స్మరించుకోవడం అన్ని విధాలుగా శుభాలను చేకూరుస్తుందని అన్నారు. ప్రతి అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అన్నదాన కార్యక్రమానికి దాతల సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమళ్ళ కృష్ణ,ఐపీసీలు పబ్బతి వేణుమాధవ్ రాచకొండ శ్రీనివాస్,దాతలు చందా వెంకన్న,ఇమ్మడి శ్రీనివాస్,గరినే ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప దీక్ష స్వాములకు భిక్ష ఏర్పాటు

**బిఆర్ఎస్ నాయకులు మీసాల లింగయ్య**





**పెన్ పహాడ్, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలోని అయ్యప్ప స్వాములకు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల లింగయ్య పుట్టినరోజు సందర్భంగా మంగళవారం స్థానిక సీతారాముల వారి దేవాలయంలో అయ్యప్ప దీక్ష స్వాములకు బిక్ష చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప మండలదీక్ష తీసుకున్న స్వాములకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు జెల్ల సాయి, రామినేని ఆనంద్, అయ్యప్ప దీక్షస్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో మాంటిస్సోరి స్కూల్ పోలీస్ అమరవీరుల దినోత్సవ ర్యాలీ.

రాజాపేట, అక్టోబర్ 21, (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్రం అంతటా పోలీస్ అమరవీరుల దినోత్సవంను గౌరవప్రదంగా నిర్వహిస్తుండగా రాజపేటలో మాంటిసోరి స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. దేశ సేవలో ప్రాణత్యాగం చేసిన వీర పోలీసు సిబ్బందిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాంటిస్సోరి స్కూల్, రాజపేట విద్యార్థులు, ఉపాధ్యాయులు వివిధ సంస్థల ఆధ్వర్యంలో ర్యాలీలో చురుకుగా పాల్గొన్నారు. దేశ రక్షణలో ప్రాణాలను అర్పించిన పోలీస్ వీరుల పట్ల గౌరవం కృతజ్ఞతలు తెలియజేశారు. రాజపేట ఎస్ఐ అనిల్ కుమార్ ఇతర పోలీస్ అధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు. విద్యార్థుల క్రమశిక్షణ, ఉత్సాహాన్ని మెచ్చుకున్నారు. యువతలో దేశభక్తిని, ప్రజాసేవా భావాన్ని పెంపొందించేందుకు పోలీస్ శాఖ చేస్తున్న కృషికి పాఠశాల నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం చివరగా సమాజ భద్రత, శాంతి కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులను ఎల్లప్పుడూ స్మరించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.



# కొత్త శేఖర్ కు ఘననివాళులు



**నార్కట్ పల్లి, అక్టోబర్ 21 ( ప్రజా జ్యోతి):**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నార్కట్ పల్లి పట్టణానికి చెందిన కొత్త యాదయ్య కుమారుడు కొత్త శేఖర్ యాక్సిడెంట్ లో మృతిచెందగా వారి పార్థివ దేహానికి నార్కట్పల్లి మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్ పాల్గొని మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన వెంట మేడబోయిన రాంబాబు యాదవ్, తెలుసూరినరసింహ, మట్టపల్లి నాగరాజు, దైద రమేష్, లింగాల రామరాజు, మేఘనాథ్, దూదిమెట్ల వెంకటేశ్వర్లు, లింగాల యాదయ్య, కొమ్మనబోయిన రాజు పాల్గొన్నారు.

# వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకుని పశుసంపద కాపాడుకోవాలి

## - వెటర్నరీ ఏడి శంకర్ రావు



**మిర్యాలగూడ,అక్టోబర్ 21, ( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలో ని రాంనగర్ బంధం, ఈదులగూడ,గొల్లగూడెం, తదితర కాలనీలలో మంగళవారం మిర్యాలగూడ పశువుసంహార్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ శంకర్ రావు ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. మిర్యాలగూడ పట్టణ పరిసర గ్రామాలలో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించి పశుసంపద కాపాడుకోవాలని కోరారు. ఆయా కాలనీలలో నిర్వహించిన శిబిరంలో 1100 పశువులకు టీకాలు వేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ డి.కృష్ణ నాయక్, జూనియర్ వెటర్నరీ అసిస్టెంట్ అజహార్, నారాయణ,గోపాల మిత్రలు ప్రవీణ్, శ్రీను, నాగరాజు, శ్రీను,రైతులు పాల్గొన్నారు.

# పట్టపగలే నడిరోడ్డుపై మహిళ దారుణ హత్య

**ఆత్మకూర్ (ఎస్),అక్టోబర్ 21(ప్రజాజ్యోతి)**






:పట్టపగలు గ్రామం నడిబొడ్డు నుండి నడిచి వెళు_న్న మహిళను గుర్తు తెలియని దుండగులు కారుతో ఢీ కొట్టి కింద పడిన మహిళను కత్తితో గొంతు కోసి దారుణంగా హత్య చేసిన సంఘటన సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ ఎస్ మండలం ఏపూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొరివి బిక్షమమ్మ 40.తన భర్త కొరివి మల్లయ్య తో ఉన్న తగాదాను పెద్దల సమక్షంలో మాట్లాడి వస్తుండగా గ్రామం నడిబొడ్డున గుర్తు తెలియని వ్యక్తులువీధిలో నడిచి వస్తున్న బిక్షమమ్మ ను వెనుక నుండి కారుతో ఢీ కొట్టి కిందపడిన మహిళను దుండగులు కారు నుండి దిగి తన వెంట తెచ్చుకున్న కత్తితో భిక్షమమ్మ గొంతుపై దారుణంగా పొడిచి హత్య చేశారు.ఈ సంఘటనతో బిక్షమమ్మ అక్కడికక్కడే మృతి చెందింది.మృతురాలు భిక్షమమ్మ కు తన భర్త కొరివి మల్లయ్యకు గత కొంతకాలంగా గొడవలు కొన సాగుతున్నాయి.మృతురాలి భర్త మల్లయ్య లారీ డ్రైవర్ గా పనిచేస్తుండగా వారికి ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు భరత్ హైదరాబాదులో మెకానిక్ గా పని చేస్తుండగా చిన్న కుమారుడు ప్రవీన్ సూర్యాపేట లోచికెన్ సెంటర్ లో పనిచేస్తున్నాడు.మృతరాలు బిక్షమమ్మ ఇతరులతో అక్రమ సంబంధం ఉన్నదని భర్త మల్లయ్య కుటుంబ సభ్యులు తరచూ అనుమానం వ్యక్తం చేస్తూ మృతురాలతో గొడవ పడుతుండేవారు.ఈ విషయమై పెద్దలు పలుమార్లు పంచాయతీ లు చేసి సర్ది చెప్పినట్లు తెలిసింది.ఇటీవల సూర్యాపేటకు చెందిన ఒక దేశ గురువు మృతురాలు భిక్షమమ్మ తో చనువుగా ఉండడం కుటుంబ సభ్యులు దేశ గురువుతో పాటు భిక్షమమ్మ ను మందలించారు.తీరు మార్చుకొని భిక్షమమ్మ ను మంగళవారం తన భర్త మల్లయ్య పెద్దల సమక్షంలో మందలించేందుకు స్థానిక ఒక పార్టీ కార్యాలయానికి పిలిపించి మాట్లాడారు.పెద్దలు ఇరువురిని సముదాయించి పంపించిన కొద్దిసేపటికే బిక్షమమ్మ ఆ పార్టీ కార్యాలయ సమీపంలో దారుణ హత్యకు గురైంది.సమాచారం తెలుసుకున్న సూర్యాపేట డిఎస్పి ప్రసన్న కుమార్ సీఐ రాజశేఖర్ ఎస్ శ్రీకాంత్ గౌడ్,తో క్లూజ్ టీమ్ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.శవాన్ని సూర్యాపేట హాస్పిటల్ కు తరలించారు.భిక్షమమ్మ హత్యకు దారి తీసిన కారణాలను పోలీసులు విచాతీస్తున్నారు.మృతురాలి భర్త మల్లయ్య,కుటుంబ సభ్యులతో పాటు , దేశ గురువు,వారి కుటుంబ సభ్యులను, మల్లయ్య అన్న కుటుంబ సభ్యుల పైన అనుమానాలు ఉన్నట్లు సమాచారం.

# సమాజ సేవలో పోలీసు త్యాగం మరువలేనిది.: ఎస్ఐ సురేష్

## -అమరుడైన ఉన్నం చెన్నకేశవులు కు ఘననివాళి

**నిడమనూరు,అక్టోబర్21(ప్రజాజ్యోతి):**





సమాజ సేవలో పోలీసు త్యాగం మరువలేనివని నిడమనూరు ఎస్ఐ సురేష్ అన్నారు.పోలీస్ అమర వీరుల దినోత్సవం సందర్భంగా మంగళవారం నిడమనూరుకి చెందిన పోలీస్ అమరుడైన ఉన్నం చెన్నకేశవులు చిత్రపటానికి నిడమానూరు ఎస్ఐ సురేష్ పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ప్రతి ఏడాది అక్టోబర్ 21 న పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకునేందుకు సంస్మరణ దినోత్సం జరుపుకుంటారు. ఉన్నం చెన్నకేశవులు నక్సల్స్ కూంబింగ్ సందర్భంగా వారు క్లైమోర్ మెన్స్ పేల్చగా మృతి చెందాడు. కార్యక్రమంలో ఉన్నం ఈశ్వర్, ఉన్నం ఉషాకిరణ్, ఏఎస్ఐ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అస్తమించని సూర్యులు పోలీసులు

## నిరంతర సేవలతోనే సమాజం భద్రత

## పోలీసులను సన్మానించిన బి సి,ఎస్సి నాయకురాళ్లు బంటు కవిత, చిత్రం ఉమ

**మిర్యాలగూడ, అక్టోబర్ 21,( ప్రజాజ్యోతి ):**

లోకానికి వెలుగులు నింపే సూర్యుడైన సాయంత్రానికి అస్తమిస్తాడని, కానీ రేయింబవళ్లు సామాజిక భద్రత కోసం పనిచేస్తున్న పోలీసులు అస్తమించని సూర్యుళ్లు అని బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా కార్యదర్శి బంటు కవిత,ఎస్సీసంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు చిత్రం ఉమ లు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్నిపురస్కరించుకొని మంగళవారం మిర్యాలగూడ వన్ టౌన్ సీఐ నాగభూషణ రావు, ఎస్సైలు సైదిరెడ్డి,అమ్రాన్ సహా ఇతర ఉద్యోగులు, సిబ్బందిని వారు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలు ప్రమాదాలు అల్లర్లు సంభవించినప్పుడు తమ ప్రాణాలను పణంగా పెట్టి రక్షణ కల్పించే వారే పోలీసులని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ కుంచెం శ్రీనివాస్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# దేశంలో ఎక్కడ లేని విధంగా నియోజకవర్గం లో జాబ్ మేళా

## యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కొరకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది

## -యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

## -రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్ అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి)**

యువతకు ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం తెలంగాణ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకెళుతుందని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.హుజూర్నగర్ పట్టణంలో ఈనెల 25న నిర్వహించే జాబ్ మేళా ఏర్పాట్లను మంగళవారం ఆయన పేర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్లో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగాల నియామక పత్రాలు అభ్యర్థులకు అందజేసిందని ఇప్పటికే సుమారుగా 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు నియమించిందని అలాగే ప్రైవేటు రంగంలో కూడా భారీ సంఖ్యలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని మంత్రి తెలిపారు.సమాజంలో నిరుద్యోగ సమస్య అతిపెద్ద సవాల్ గా మారిందని తల్లిదండ్రులు కూడబెట్టిన ఆస్తులను అమ్మి తమ పిల్లలు భవిష్యత్తు బాగుండాలని పెద్ద చదువులు చదివిపించిన అనుకున్న రీతిలో వారికి ఉద్యోగాలు రావటం లేదని నాకు కూడా బాధ కల్గిందని అందుకే పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలోని డీట్ (డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ఆఫ్ తెలంగాణ ), సింగరేణి కాలరీస్ వారి సహకారంతో హుజూర్నగర్ లో ఈ నెల 25 న దేశంలోనే భారీ జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నామని ఇప్పటికే 205 కంపెనీలు, 9500 మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నాయని తెలిపారు.

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పరిశ్రమలు జాబ్ మేళాకు హాజరవ్వాలని వ్యక్తిగత ఆసక్తితో వారిని ఆహ్వానిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.జాబ్ మేళా కు వచ్చే అభ్యర్థులకు సౌకర్యార్థం ఉదయం టిఫిన్ మధ్యాహ్నం లాంచ్ సాయంత్రం టిఫిన్ ఏర్పాటు చేస్తున్నామని అలాగే వారికి పార్కింగ్ సమస్య లేకుండా చూస్తున్నామని అన్నారు.వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రిజిస్ట్రేషన్ కౌంటర్ల వద్ద, కంపెనీ స్టాల్స్ వద్ద,భోజనాలు వద్ద స్థానిక నాయకులతో కమిటీ వేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయాలని మంత్రి తెలిపారు.

జాబ్ మేళాను విజయవంతం చేయుటకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పేపర్ ప్రకటనలు,పాంప్లెట్లు, బస్సులకి వాల్ పోస్టర్లు అతికించి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నామని ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇక నాలుగు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున నిర్వాహకులు పూర్తిస్థాయిలో శ్రద్ధ పెట్టి ఇంకా ఎక్కువ కంపెనీలను ఆహానించి ఇట్టి జాబ్ మేళాను భారీ స్థాయి లో విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ,,డీట్ ప్రతినిధి వంశీ, సింగరేణి ప్రతినిధి చందర్,ఆర్డీవోలు శ్రీనివాసులు, సూర్యనారాయణ, జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు.





# బుద్ధ వనములో ఘనంగా దమ్మ దీపోత్సవం

## దీపజ్యోతి కాంతులలో బుద్ధవనం

## జ్ఞాన దీపాలతో బుద్ధునికి స్వాగతం పలికిన రోజు

## ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య

**నాగార్జునసాగర్ అక్టోబర్ 21(ప్రజా జ్యోతి)**

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ బుద్ధ వనంలో మంగళవారం బుద్ధ వనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య





ఆధ్వర్యంలో దమ్మ దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.దమ్మ దీపోత్సవం సందర్భంగా బుద్ధ వనములోని ప్రధాన ద్వారం అశోక ధర్మ చక్రం నుండి దీప జ్యోతుల కాంతులతో బుద్ధం శరణం గచ్చామి దమ్మం శరణం.గచ్చామి సంఘం శరణం స్మరణాలతో దీపోత్సవ ర్యాలీని మహా స్తూపం చుట్టూ పరిక్రమ చేసిన అనంతరం ధ్యాన మందిరంలోని బుద్ధుని వద్ద దీపకాంతులను బుద్ధ జ్యోతులను వెలిగించారు.ఈ సందర్భంగా మల్లెపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ సిద్ధారుడు జ్ఞాన సిద్ధుడై మొదటిసారి కపిల వస్తు నగరానికి వస్తున్న సందర్భంలో కపిలవస్తు పురజనులందరూ జ్ఞాన దీపాలతో బుద్ధునికి ఘనంగా స్వాగతం పలికిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా అక్టోబర్ 21వ తేదీన దమ్మ దీపోత్సవాన్ని వేడుకగా నిర్వహించుకుంటారు అని తెలిపారు. అంతేకాకుండా మనల్ని వదిలి వెళ్లిపోయిన మన పూర్వీకులకు ఇదే రోజున వారిని గుర్తు చేసుకుంటూ దీపాలతో ఘనంగా నివాళులు అర్పించే రోజు ఇదేనని ఆయన తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంటర్ప్రైజెస్ అసోసియేషన్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఫౌండర్ మరియు చైర్మన్ రత్నదీప్ కాంబ్లే మాట్లాడుతూ దమ్మ దీపోత్సవం బౌద్ధాభిమానులు తోపాటు ప్రజలందరిలో జ్ఞాన జ్యోతులతో పాటు సంతోషాన్ని అందించాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బుద్ధవనం కంటే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్ర, ఆర్ట్ మరియు ప్రమోషన్స్ మేనేజర్ శ్యాంసుందర్రావు,బుద్ధవనం డి ఈ శ్రీనివాస్ రెడ్డి,ఏఈ నజీష్,సాగర్ డ్యాం భద్రత అధికారి శ్రీనివాసరావు,పర్యాటకశాఖ గైడ్ సత్య నారాయణ,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# మండలకాలం..మహా అన్నధానం

## అయ్యప్ప ఆలయం లో స్వాములకు ప్రత్యేకం నేడు ప్రారంభం

**మిర్యాలగూడ, అక్టోబర్ 21,( ప్రజాజ్యోతి ):**



పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 22 నుండి మండలకాలం పాటు వివిధ మాలధారణ స్వాములకు మహా అన్నప్రసాద కార్యక్రమం కొనసాగుతుందని పులిమేడు ఆశ్రమ గురుస్వామి దేశిడి శేఖర్ రెడ్డి, అయ్యప్ప దేవాలయ కమిటీ చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వరరావులు తెలిపారు. మంగళవారం దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో అయ్యప్ప,శివ, ఆంజనేయ, భవాని, తిరుపతమ్మ తదితర మాలాధారణ చేసిన స్వాములకు మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కొనసాగుతుందని తెలిపారు. 22 బుధవారం కార్తీక మాసం మొదటి రోజే కాకుండా, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ నక్షత్రమైన స్వాతి నక్షత్రం తో కూడిన పవిత్రమైన రోజు కావడం విశేషం అన్నారు. యాదృచ్ఛికంగా అన్నప్రసాద వితరణకు కర్తగా ఉన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాధవి దంపతుల పెళ్లిరోజు కూడా కావటం ఆనందదాయకమన్నారు. ప్రతి ఏటా మిర్యాలగూడ లో అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టటం ఎమ్మెల్యే బిఎల్ఆర్ దంపతుల సేవా కార్యక్రమానికి నిదర్శనం అన్నారు. ఆలయ చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అడిగిన వెంటనే దేవాలయంలో అన్నప్రసాద కార్యక్రమానికి ముందుకు వచ్చిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుండి రెండు గంటల వరకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. స్వాములు సకాలంలో చేరుకొని అన్నప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు. ఇంతటి గొప్ప కార్యక్రమం లో పాలుపంచుకోవటం తమ అదృష్టమని సామాజికవేత్తలు గుడిపాటి నవీన్, గోదాల జానకిరామ్ రెడ్డి లు అన్నారు. వారి వెంట గురుస్వాములు నాయుడు, గురువారెడ్డి, బాలునాయక్ లు ఉన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి...

## -సీఐ చరమంద రాజు

## పోలీసుల అమరత్వం నుంచి స్ఫూర్తిని, ప్రేరణ పొందాలి

## -కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

**హుజూర్ నగర్ అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి)**

పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు అన్నారు. హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని శాంతి స్తూపం వద్ద మంగళవారం సాయంత్రం పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీసుల ధైర్యసాహసాలను స్మరించుకుంటూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు నివాళి అర్పించే రోజు పోలీస్ అమరవీరుల దినోత్సవమని అన్నారు. తమ కళ్ళ ముందు ఒక పోలీస్ కానిస్టేబుల్ కొన ఊపిరితో కొట్టు మిట్టాడుతుంటే చేష్టలుడిగి నిలబడి చూస్తున్న ఈ సమాజం రేపటి తరానికి ఏమి సందేశమిస్తుందని ప్రజలు కలిసి కట్టుగా ధైర్యంగా ఇటువంటి ఘటనలను ఎదుర్కోవాలని శాంతి భద్రతలు కేవలం పోలీస్ శాఖకు మాత్రమే సంబంధించిన విషయం కాదని సమాజంలో అందరి బాధ్యతని అన్నారు.

అనంతరం హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...నేటి యువత పోలీసుల అమరత్వం నుంచి స్ఫూర్తిని, ప్రేరణ పొందాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది వీరోచిత త్యాగాలకు కర్తవ్య నిరతికి ప్రతీకగా





పోలీస్ వీరులకు వందనాలు తెలపడానికి జరుపుకునే గౌరవ దినమే అమరవీరుల దినోత్సవం అన్నారు. ఈ రోజు సందర్భంగా శాంతి స్థూపం వద్ద పావురాలు ఎగరవేసి కొవ్వొత్తులు వెలిగించి విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలోని ఎస్సైలు, స్థానిక పోలీస్ సిబ్బంది వివిధ పార్టీల రాజకీయ నాయకులు విద్యావంతులు మేధావులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను...

**మఠంపల్లి అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి)**

మఠంపల్లి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 24,25 తేదీల్లో మహబూబాద్ జిల్లాలో జరుగు గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర మహాసభల పోస్టర్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శీను ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆ సమస్యలు పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో రానున్న కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని వారు కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. గత పది సంవత్సరాలు కాలంలో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయకపోగా గ్రామపంచాయతీ కార్మికుల జీవితాలతో ఆడుకుంటూ వారికి మల్టీపర్పస్ విధానాన్ని తీసుకొచ్చి గ్రామపంచాయతీ కార్మికులు కోలుకోకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ఇట్టి మల్టీపర్పస్ విధానానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తున్నామని వారు కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులకు అనేకమైన వాగ్దానాలతోటి అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలో విఫ్లమైనాడని వారి విమర్శించినారు. అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబంలో ఆనందోత్సవాలు చూస్తారని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎందుకు ఆలోచన చేయటం లేదో చెప్పాలని వారి విమర్శించినారు. మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని వారు డిమాండ్ చేసినారు. ఈ మహాసభలో రానున్న మూడు సంవత్సరాల కాలంలో గ్రామపంచాయతీ కార్మికులు సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని వారు పిలుపునివ్వడం జరిగింది. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన అమలు చేయడంలో గత ప్రభుత్వం బాటలో రేవంత్ రెడ్డి నడుస్తున్నారని వారు అన్నారు. ఈ మహాసభల స్ఫూర్తితో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై సిఐటియు రానున్న కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు. కార్మికులకు ఈఎస్ఐ పిఎఫ్ బోనస్ సౌకర్యం కల్పించాలని వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. గ్రామపంచాయతీ కార్మికులు చాలీచాలని జీతాలతో కుటుంబాలు గడవక కార్మికులు పిట్టల రాలిపోతున్న వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వం అధికారులు వైఫల్యం చెందారని వారు విమర్శించినారు. గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వ గుర్తింపు కార్డు ఇవ్వాలని కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ మహాసభలు స్ఫూర్తితో రానున్న కాలంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులను ఐక్యంచేసి ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని వారు కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు భూక్య పాండు నాయక్, మాలోతు బాలు నాయక్, రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇంటి తిరపయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్షులు సైదా నాయక్, దేవానందం, వెంకటేశ్వర్లు, ఏసు, నాగరాజు, గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కల్లుగీత కార్మికుల హక్కులను సాధిస్తాం

## మండల కమిటీ ఎన్నిక పూర్తి




**గరిడేపల్లి,అక్టోబర్ 21,(ప్రజా జ్యోతి):**

కల్లుగీత కార్మికుల హక్కులను సాధించేందుకు కృషి చేస్తామని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో మంగళవారం జరిగిన మండల కల్లుగీత కార్మిక సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతామని వాటిని సాధించే వరకు విశ్రమించమని ఆయన అన్నారు. గీత కార్మికులకు అందించాల్సిన,పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేషియా వెంటనే అందించాలని కోరారు.దీంతోపాటు పించన్లు, బైకులు, రక్షణ మోకులు గీత కార్మికులకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.గీత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 27న తుంగతుర్తి లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర గార్డెన్లో జరిగే జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరారు.అనంతరం ఏకగ్రీవంగా ఎన్నుకున్న గరిడేపల్లి మండల గీత కార్మిక సంఘం కమిటీని ఆయన ప్రకటించారు. గరిడేపల్లి మండల కల్లుగీత కార్మికుల సంఘం అధ్యక్షులుగా మండవ సైదులు, ప్రధాన కార్యదర్శిగా బుల్లెపల్లి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా గుండు శంభయ్య తో పాటు కమిటీ సభ్యులు కూడా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంఘం ఉపాధ్యక్షులు తుమ్మల సైదయ్య, జెర్రీ పోతుల కృష్ణ, మండల ఉపాధ్యక్షులు యమ గాని వెంకన్న, సహాయ కార్యదర్శి నర్సింగ్ వెంకన్న, కమిటీ సభ్యులు బత్తిని యుగంధర్, బండి తిరపయ్య, చామకూరి సైదులు, కారింగుల మోహన్, వెంకన్న, నాగేశ్వరరావు, లక్ష్మయ్య, ధనం మూర్తి, పుల్లయ్య, నరసయ్య, హుస్సేన్, జానయ్య, సైదులు, రామ నర్సయ్య, మల్లయ్య,రాములు,బిక్షం, నారాయణ ,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో రెండు సెంటీమీటర్ల వర్షపాతం నమోదు

## ఉరుములు మెరుపులు పెద్ద శబ్దాలతో భారీ వర్షం



**నాగార్జునసాగర్ అక్టోబర్ 21(ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ లో రెండు సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు సిడబ్ల్యుసి సిబ్బంది తెలిపారు మంగళవారం మధ్యాహ్నం నందికొండ మున్సిపాలిటీ పరిధిలో హిల్ కాలనీ పైలాన్ కాలనీలో ఒక్కసారిగా ఉరుములు మెరుపులతోటి పెద్ద పెద్ద శబ్దాలతో సుమారు గంటపాటు అతి భారీగా వర్షం కురిసింది.ఈ నేపథ్యంలో పట్టణంలో పలు కాలనీలు జలమయ మయ్యాయి,మధ్యాహ్నం పట్టణంలో రెండు సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు సిడబ్ల్యుసి సిబ్బంది తెలిపారు.

# చెరువులా మారిన గడ్డిపల్లి రహదారి




**గరిడేపల్లి,అక్టోబర్ 21,(ప్రజా జ్యోతి):**

చిన్నపాటి వర్షానికి రహదారులు చెరువులా మారుతున్నాయి. మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో గరిడేపల్లి నుంచి సూర్యాపేటకు వెళ్లే ప్రధాన రహదారిపై చిన్నపాటి వర్షానికి పెద్ద ఎత్తున వర్షపు నీరు నిలిచిపోయింది.రోడ్డుమీద పెద్ద ఎత్తున వర్షపు నీరు నిలవడంతో చిన్నపాటి చెరువుల కనిపిస్తుంది. గడ్డిపల్లి గ్రామం వద్ద ఇటీవల తేలికపాటి వర్షం పడిన ఇలా తరచూ వర్షపు నిలిచిపోతుంది. దీంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రెండు సంవత్సరాలుగా ఈ రోడ్డు దెబ్బతిని వర్షపు నీరు నిలుసు ఉండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.మీరు నిలిచినప్పుడు ఎక్కడ గుంట ఉందో,ఎక్కడ పడతామో ఏం జరుగుతుందో తెలియక భయం భయంగా రోడ్డు దాటుతున్నారు. ఇంత జరుగుతున్న కళ్లకు కట్టినట్లు కనపడుతున్న ఆర్ అండ్ బి అధికారులు కానీ,గ్రామ పంచాయతీ అధికారులు కానీ పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుమీద నీళ్లు నిలవకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని గుంతలు పడ్డ చోట మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రచార కమిటీ కన్వీనర్ గా గోలి శ్రావణి రెడ్డి

**నార్కట్ పల్లి, అక్టోబర్ 21(ప్రజా జ్యోతి):**

మండలంలోని ప్రజా జ్యోతి షాపల్లి గ్రామానికి చెందిన గోలి శ్రావణి రెడ్డిని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కన్వీనర్ గా నియమించారు.జిల్లా కమిటీ చైర్మన్ పోలగాని వెంకటేశ్, ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో నియామక పత్రాన్ని అందజేశారు.ఈ



సందర్భంగా శ్రావణి రెడ్డి కాంగ్రెస్ పార్టీకి తన సహాయ శక్తుల కృషి చేస్తానని అదేవిధంగా తన నియామకం సహకరించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# జపాన్ కొత్త ప్రధానికి మోదీ శుభాకాంక్షలు

## జపాన్ నూతన ప్రధానిగా సనే తకాయిచి ఎన్నిక

## తకాయిచికి శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని నరేంద్ర మోదీ

## భారత్-జపాన్ బంధాన్ని మరింత బలోపేతం చేద్దామని పిలుపు

**హైదరాబాద్,**

జపాన్ దేశ చరిత్రలో ఒక నూతన అధ్యాయం మొదలైంది. దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రిగా సనే తకాయిచి ఎన్నికై చరిత్ర సృష్టించారు. ఈ చారిత్రక ఘట్టంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సనే తకాయిచితో కలిసి పనిచేసేందుకు తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ మేరకు ప్రధాని మోదీ మంగళవారం తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ప్రత్యేక పోస్ట్ చేశారు. భారత్, జపాన్ మధ్య ఉన్న ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో, అలాగే ప్రపంచవ్యాప్తంగా శాంతి, సుస్థిరత, శ్రేయస్సును నెలకొల్పడంలో ఇరు దేశాల బంధం అత్యంత కీలకమని ఆయన తన పోస్టులో అభిప్రాయపడ్డారు. "జపాన్‌కు నూతన ప్రధానిగా ఎన్నికైన మీకు హృదయపూర్వక అభినందనలు సనే తకాయిచి. భారత్-జపాన్ ప్రత్యేక వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం కోసం మీతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నా.

# వర్షాలకు రైతులు అప్రమత్తంగా ఉండాలి

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

### పోచంపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి)**







వర్షాలకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కోరారు. బుధవారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రం, మండలంలోని జూలూరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పర్యటించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పర్యటనలో భాగంగా రైతులకు ఎక్కడ కూడా ఇబ్బంది రానివ్వదని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. అకాల వర్షాలు ఉన్నందున్న ధాన్యం తడవకుండా సరిపడ టార్పాలిన్లు కేంద్రాలలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సంబంధిత అధికారులందరూ నిమగ్నమై కొనుగోలు కేంద్రాల్లో, మిల్లుల వద్ద, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికపుడు పర్యవేక్షిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# తొలి మహిళా ప్రధానిగా సనే తకైచి

### ఎన్నుకున్న జపాన్ పార్లమెంట్

**టోక్యో,**

జపాన్ తొలి మహిళా ప్రధానిగా అతివాద నేతగా పేరున్న సనే తకైచి ఎన్నికయ్యారు. జపాన్ పార్లమెంట్ మంగళవారం దేశంలోని తొలి మహిళా ప్రధానమంత్రిగా సనే తకైచికి ఎన్నుకుంది. పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలిగా సనై తకైచి ఎన్నికయ్యారు. ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువ సభలో అధికార పార్టీ మెజార్టీని సాధించలేకపోయింది. దీనికి ముందు దిగువ సభలో కూడా మెజార్టీ కోల్పోయింది. దీంతో ఇషిబాపై ఒత్తిడి పెరగ్గా.. ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జరగ్గా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితో పాటు మరో ముగ్గురు అభ్యర్థులను ఓడించి తకైచి విజయం సాధించారు. పార్లమెంట్‌లో జరిగిన ఓటింగ్‌లో లిబరల్ డెమోక్రటిక్ పార్టీ- జపాన్ ఇన్నోవేషన్ పార్టీ కూటమితో.. తకైచికి భారీ మద్దతు లభించింది. దీంతో జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించారు. 64 ఏళ్ల తకైచి 1993లో స్వస్థలమైన నారా నుంచి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఎల్‌డీపీలో ఆర్థిక భద్రత, అంతర్గత వ్యవహారాలు, లింగ సమానత్వ మంత్రితో సహా పలు కీలక పదవుల్లో పనిచేశారు. జపాన్ తొలి మహిళా ప్రధాని ఎన్నికైన సానే తకైచికి ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. భారత్-జపాన్‌ల ప్రత్యేక వ్యూహాత్మక ప్రపంచ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి తకైచితో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సుల విషయంలో ఇరుదేశాల బంధాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు.

# అడ్డూఅదుపులేని బంగారం ధరలు

### తులం ధర మరో మూడువేలు పెరుగుదల

**హైదరాబాద్,**

దేశీయ విపణిలో బంగారం, వెండి ధరలు మరోసారి భారీగా పెరిగాయి. క్రితం రోజుతో పోలిస్తే పసిడి ధర మంగలశారం దాదాపు రూ.3వేలు పెరిగింది. హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి పుత్తడి ధర రూ.1.34 లక్షలు దాటింది. అటు వెండి ధర కూడా కేజీపై దాదాపు రూ.4వేలు పెరగడం గమనార్హం. హైదరాబాద్‌లో 10 గ్రాముల బంగారం ధర (24 క్యారెట్లు) రూ.1,31,600 పలికింది. మంగళవారం ఆ మొత్తం రూ.1,34,500కు చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,21,000గా ఉంది. మరోవైపు కిలో వెండి ధర సోమవారం రూ.1,67,300 పలికింది. నేడు ఆ ధర రూ.1,71,200కు పెరిగింది. గతవారం రూ.1.85 లక్షల వరకు ఎగబాకిన వెండి ధర ఆ తర్వాత కాస్త తగ్గుతూ వచ్చింది. ఇప్పుడు మళ్లీ గిరాకీ పెరగడంతో బంగారం, వెండి ధరలు మరోసారి పరుగులు పెడుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4,335 డాలర్లు పలుకుతోంది. ఔన్సు వెండి ధర 51 డాలర్ల పైనే ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చితి, రష్యా ఉక్రెయిన్ యుద్ధం, అమెరికా టారిఫ్‌లు, డాలర్ విలువ తగ్గిపోతుండటం వంటి పరిణామాలతో పసిడిలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గుచూపుతున్నారు. ఈటీఎఫ్ (ఎక్స్ఛేంజీ ట్రేడెడ్ ఫండ్స్)లలో, కమొడిటీస్ ఎక్స్ఛేంజీలో గోల్డ్ ఫ్యూచర్స్‌పై పెట్టుబడులు పెడుతూనే ఉన్నారు. ఇక, పలు దేశాల కేంద్ర బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేస్తుండటం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతోందని విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు, రాబోయేది పెళ్లిళ్ల సీజన్.

# వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజం పూర్తిగా అంతం

### మావోయిజానికి 2026 మార్చి డెడ్‌లైన్ అన్న రక్షణ మంత్రి

### మావోయిజంపై పోరులో భద్రతా దళాలది కీలక పాత్ర అన్న రాజ్‌నాథ్

### ఒకప్పటి రెడ్ కారిడార్లు ఇప్పుడు గ్రోత్ కారిడార్లుగా మారాయని వ్యాఖ్య

### ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలోకి వస్తున్న నక్సలైట్లు

### పోలీసు సంస్మరణ దినోత్సవంలో అమరవీరులకు నివాళులు

**హైదరాబాద్,**

దేశంలో మావోయిజంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజాన్ని దేశం నుంచి పూర్తిగా నిర్మూలిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఢిల్లీలో జరిగిన కార్యక్ర మంలో ఆయన ప్రసంగించారు. భద్రతా బలగాల సమష్టి కృషితో గత కొన్నేళ్లుగా మంచి ఫలితాలు వస్తున్నాయని రాజ్‌నాథ్ తెలిపారు. ఈ ఏడాది కూడా పలువురు అగ్రశ్రేణి నక్సలైట్లను మట్టుబెట్టినట్లు వెల్లడించారు. మావోయిజం ప్రభావిత జిల్లాల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిందని, మిగిలిన కొన్ని ప్రాంతాలను కూడా వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తిస్థాయిలో మావోయిస్టు రహితంగా మారుస్తామని ఆయన స్పష్టం చేశారు. "ఈ సమస్య జాడలు కూడా లేకుండా పోతాయని దేశం మొత్తం నమ్మకంతో ఉంది" అని ఆయన అన్నారు. ఒకప్పుడు ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో మావోయిజం పెను సమస్యగా ఉండేదని గుర్తుచేశారు. కానీ, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, ఒకప్పుడు నక్సలైట్ల హింసతో వణికిపోయిన ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని వివరించారు. "గతంలో రెడ్ కారిడార్లుగా పేరుపొందిన ప్రాంతాలు ఇప్పుడు గ్రోత్ కారిడార్లుగా రూపాంతరం చెందుతున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, రహదారులు వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీలోని జాతీయ పోలీసు స్మారక చిహ్నం వద్ద జరిగిన పోలీసు సంస్మరణ దినోత్సవంలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. 1959లో లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా సైనికుల దాడిలో ప్రాణాలు అర్పించిన 10 మంది పోలీసుల త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మావోయిజాన్ని అంతం చేయడంలో పోలీస్, సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, స్థానిక యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్న తీరు ప్రశంసనీయమని కొనియాడారు. వారి అవిశ్రాంత కృషి వల్లే ఈ సమస్య చరిత్రగా మిగిలిపోతోందని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో పోలీసు బలగాల ఆధునికీకరణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాజ్‌నాథ్ తెలిపారు. వారికి అత్యాధునిక ఆయు ధాలు, డ్రోన్లు, నిఘా వ్యవస్థలు, ఫోరెన్సిక్ ల్యాబ్‌ల వంటి సాంకేతి కతను అందిస్తున్నామని చెప్పారు. బలమైన పోలీసు వ్యవస్థతోనే బలమైన దేశ నిర్మాణం సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

# రాముడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్'..

**హైదరాబాద్,**

దీపావళి పర్వదినం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఒక లేఖ విడుదల చేశారు. శ్రీరాముడు ధర్మాన్ని నిలబెట్టడం నేర్పినట్టే, అన్యాయంపై పోరాడే స్ఫూర్తిని కూడా ఇస్తారని ఆయన పేర్కొన్నారు. కొద్ది నెలల క్రితం జరిగిన 'ఆపరేషన్ సిందూర్' ఇందుకు ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని మోదీ వ్యాఖ్యాని ంచారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ తన గౌరవాన్ని నిలబెట్టుకోవడమే కాకుండా జరిగిన అన్యాయానికి ప్రతీకారం కూడా తీర్చుకుందని ఆయన తన లేఖలో స్పష్టం చేశారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం ప్రారంభమయ్యాక ఇది రెండో దీపావళి అని ప్రధాని గుర్తుచేశారు.